ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 41
సంచిక : 165
పేజీలు : 3

శనివారం, మార్చి 07, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## భార్యను తగలబెట్టి..భర్త ఆత్మహత్య

**టి మీడియా ,మార్చి 6 , పాలేరు ప్రతినిధి:**
కుటుంబ కలహాల నేపథ్యంలో క్షణికావేశంలో భార్యపై పెట్రోల్ పోసి తగలబెట్టి భర్త పురుగుల మందు సేవించి మృతి చెందాడు .విచారకర సంఘటన తిరుమలాయపాలెం మండల కేంద్రంలో చోటుచేసుకుంది వివరాలు ఎలా ఉన్నాయి తోటమల్ల నాగభూషణం 40 సంవత్సరాల క్రితం ముదిగొండ మండలం గోగనపల్లి గ్రామం నుంచి వలస తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన ఉండేటి జయమ్మ ను వివాహం చేసుకున్నాడు ఇరువురికి సంతానం కుమారుడు కుమార్తె కాగా కుమార్తెకి వివాహం జరిగింది ఇటీవల నేపథ్యంలో కుటుంబంలో కలహాలతో గురువారం రాత్రి భార్యాభర్తలు ఘర్షను పడగా భార్య నిద్రిస్తున్న సమయంలో తనపై పెట్రోల్ పోసి నిప్పంటించి అతను పురుగుల మందు సేవించి బలం


మరణానికి పాల్పడ్డాడు. మృతుడు నాగభూషణాన్ని ఖమ్మం మార్చురుకి తరలించారు. కాలిన గాయాలతో ప్రాణాలతో పోరాడుతున్న జయమను చికిత్స నిమిత్తం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

# ప్రయివేట్ దవాఖానల దందా



## ఆడపిల్లగా గుర్తిస్తే అబార్షన్

### -గర్భిణి నెలలను బట్టి వసూలు



**టిమీడియా,మార్చి6,ప్రత్యేక ప్రతినిధి :** లింగ నిర్ధారణ పరీక్షలు చట్టవిరుద్ధమని తెలిసినా కొన్ని ప్రైవేట్ దవాఖానలు బేఖాతర్ చేస్తున్నాయి. కాసులకు కక్కుర్తి పడిన కొందరు ఆర్ఎంపీలు నకిలీ వైద్యులతో కలిసి అబార్షన్లను ప్రోత్సహిస్తున్నారు. నెలల పిండాన్ని కడుపులోనే చిదిమేస్తూ అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఈ దందా , ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లా లో కొన్ని ఆస్పత్రుల్లో జోరుగా సాగుతున్నది. ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల సరిహద్దుప్రాంతంలో గిరిజనులు అత్యధికంగా ఉన్నారు. చుట్టు పక్కల జిల్లాల నుంచి కూడా నిత్యం గిరిజనులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. ఇప్పుడే పిల్లలు వద్దు అని భావించిన కొందరు అబార్షన్ల కోసం ప్రైవేట్ దవాఖానలను ఆశ్రయిస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది ఆర్ఎంపీల వద్ద క్యూ కడుతుండగా, దీనిని ఆసరా చేసుకున్న వారు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు తీసుకొని గుట్టుచప్పుడు కాకుండా అబార్షన్లు చేయిస్తున్నారు. మరికొందరు కుటుంబ సభ్యుల ఒత్తిడితో అబార్షన్లు చేయించుకుంటున్నారని తెలిసింది.



**వైద్యాధికారుల పర్యవేక్షణ కరువు..**

అబార్షన్లు విచ్చలవిడిగా జరుగుతున్నా నిమ్మకు నీరైతినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలొస్తున్నాయి. కొన్ని ప్రైవేట్ దవాఖానలు చట్టవిరుద్ధంగా కొనసాగుతున్నా వైద్యాధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంతో కొంత మంది ఆర్ఎంపీలు హద్దుమీరి ప్రవర్తిస్తున్నారు. నిబంధనలు పాటించని వీటిపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు పెట్టాల్సి ఉన్నా పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**గర్భిణి నెలలను బట్టి వసూలు..**

అక్రమ సంపాదన కోసం కొన్ని ప్రైవేట్ దవాఖానాలు ఇష్టానుసారంగా ప్రసవాలు చేస్తున్నాయి. లింగ

మిగతా 3లో




## మోడీ పాలనలో దిగజారిన దేశ ఆర్థికస్థితి

- వ్యవసాయ కూలీల హక్కుల కోసం పోరాడుదాం
- టేకులగూడెంలో ఏఐపీకేఎంఎస్ డివిజన్ మహాసభ

**మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య.**

**టీ మీడియా,మార్చి06,సింగరేణి(కారేపల్లి) :** మోడీ పాలనలో దేశ ఆర్థిక పరిస్థితి దిగజారి పోతుందని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసయ్య విమర్శించారు. అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐపీకేఎంఎస్) ఖమ్మం డివిజన్ ప్రథమ మహాసభ కారేపల్లి మండలం టేకులగూడెంలో అమరుడు లక్ష్మీనర్సునగర్ లో జరిగింది. కూరాకుల నరసయ్య అధ్యక్షతన జరిగిన ఈమహాసభలో గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ రూపాయి విలువ రోజురోజుకు దిగజారి దేశం సంక్షోభం వైపు పరుగులు తీస్తుందన్నారు. ఆదాని అంబానీ లాంటి కుబేరులు మరింత సంపన్నులుగా మారిపోతూ పేదలు కటిక దరిద్రంలోకి నెట్టబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కూలీలు, రైతాంగం, కార్మిక వర్గంపై బీజేపీ ప్రభుత్వం దాడిని ఎక్కిపెట్టిందని దానిని ఐక్యంగా తిప్పికొట్టాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం

మిగతా 3లో

## సమన్వయంతో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**టీ మీడియా, మార్చి 6,ఖమ్మం:**గ్రామాలలో నూతనంగా గెలిచిన సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు మార్చి 6 నుంచి 15 వరకు జరిగే ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ లో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు.శుక్రవారం రఘునాథపాలెం రైతువేదిక నందు మండల సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు, గ్రామ కార్యదర్శులు, వివిధ శాఖల మండల అధికారులకు ప్రభుత్వం నిర్దేశించిన 99 రోజుల కార్యక్రమ అమలుపై నిర్వహించిన సన్నాహక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని అవగాహన కల్పించారు.అంతకుముందు రఘునాథపాలెం గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో చేపట్టిన పారిశుద్ధ్య పనులు, పరిసరాలలో చెత్త, పిచ్చిమొక్కల తొలగింపు పనులను పరిశీలించి, పెండింగ్ లో ఉన్న ఫిర్యాదులు, ఫైల్స్ క్లియరింగ్, ఆన్ లైన్ దరఖాస్తులను కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం బస్తీ దవాఖానను సందర్శించి ఓపీ, మందుల నిల్వలు, గర్భిణి మహిళలకు అందించే సేవల వివరాల రికార్డులను కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,లి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా కలిసి విజయవంతం చేయాలన్నారు. సర్పంచ్ లు, వార్డుమెంబర్ లు ప్రతిరోజు ఉదయం ఆరు గంటలకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పారిశుద్ధ్య సంబంధించి చేయాల్సిన పనులు పరిష్కరించాలని అన్నారు. గ్రామపరిధిలో పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని, ఏ ఫైల్ తిరస్కరించిన స్పష్టమైన కారణం ఫిర్యాదుదారులకు తెలియజేయాలని కలెక్టర్ అన్నారు. 99 రోజుల కార్యక్రమంలో చివరి వరకు ప్రజా ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు 99 రోజుల కార్యాచరణను ప్రణాళిక ప్రకారం అమలు చేయాలని, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు అర్హులైన ప్రజల గడపకు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. పేదలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు భవిష్యత్తు ప్రణాళిక సిద్ధం చేసుకునే ఉద్దేశ్యంతో ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రోగ్రాం చేపట్టిందని అన్నారు. గ్రామ పంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు వస్తున్నాయని, వీటిని సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, ఆ నిధుల వినియోగం ఎలా జరుగుతుందో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అభివృద్ధి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు .మార్చి 6 నుంచి మార్చి 15 వరకు పారిశుద్ధ్య నిర్వహణ, ఫైల్స్ క్లీయరెన్స్ ప్రాధాన్యతగా కార్యక్రమాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. వార్డ్

మిగతా 3లో

# భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జీవిత ఖైదు

**టీ మీడియా, మార్చి 6, కొత్తగూడెం లీగల్:** భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... చుంచుపల్లి మండలం విద్యానగర్ కు చెందిన లాకవత్ సైదులు తన పెద్ద కూతురైన స్నేహా ను క్రితము ఖమ్మం జిల్లా, ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం పుల్లూరు గ్రామం కట్టుకుంట తండా నివాసి అయిన భూక్య శ్రీధర్ కు ఇచ్చి 2021 జులై 30 న వివాహం జరిపించినారని వారం రోజుల వరకు బాగానే ఉన్నారని భర్త అత్త మామ వేధింపులు భరించలేక ఇంటికి పంపించగా భరించలేక తన ఇంటికి వచ్చిన తర్వాత విషయం సర్ది చెప్పి కుటుంబ సభ్యులతో మాట్లాడి పంపించినారు. అయినా కూడా వారి ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదని మూడు నెలల క్రితం మా ఇంటికి వచ్చి ఇంటి వద్దనే ఉంటుందని 2, 23 మే 25 తాను తన భార్య కావేరి కూలి పనులకు వెళ్లారు తన ఇంట్లో తన పెద్ద కూతురు స్నేహ చిన్న కూతురు నీలా కొడుకు డేవిడ్ లను ఇంటి వద్ద ఉంచి వెళ్ళినారూ . 2023 మే 20 న. ఉ 11 గంటల ప్రాంతంలో భూక్య శ్రీధర్ పెట్రోల్ తో వచ్చి తన పెద్ద కూతురు అయిన స్నేహా పై పెట్రోలు పోసి నిప్పంటించాడని తన చిన్న కూతురు నీల పక్కింటి లక్ష్మీనారాయణ సెల్ ఫోన్ ద్వారా తన భార్యతో చెప్పగా తన భార్య తనకు చెప్పినదని కాలిన గాయాలతో పడి ఉండగా ఇంటికి వచ్చి చూసి గాయాల తో ఉన్న నా కూతురూ ను హాస్పిటల్ కు తీసుకెళ్లి ట్రీట్మెంట్ చేసిన తదుపరి చనిపోయినదని, గార్ల మండలం, పుల్లూరు గ్రామం, కట్టుకుంట తండాకు చెందిన తన భర్త భూక్య శ్రీధర్,అత్త భూక్య అచ్చమ్మ మామ భూక్య బాసు ఏ భాస్కర్ ల పై చుంచు చుపల్లి పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై కే. సుమన్ కేసు నమోదు చేసుకున్నారు. అప్పటి ఇన్స్పెక్టర్ ఏ. రమాకాంత్ దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 17 మంది సాక్షులను విచారించిన విచారించారు. భూక్య శ్రీధర్ పై నేరం రుజువు కాగా అతనికి జీవిత ఖైదు మరియు వెయ్యి రూపాయల జరిమానా, జరిమానా చెల్లించని యెడల 6 నెలల శిక్ష విధిస్తూ భూక్య అచ్చమ్మ భూక్య బాసు ఏ భాస్కర్ ల పై నేరం రుజువు కానందున కేసు కొట్టివేశారు. ప్రాసిక్యూషన్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై డి. రాఘవయ్య, కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎన్ .వీరబాబు (కోర్టు డ్యూటీ ఆఫీసర్) హెచ్. సి.లు లచ్చూ , పి సుమన్ లు సహకరించారు



## బాజుమల్లాయిగూడెంలో ఫేర్ వెల్ డే

**టీ మీడియా,మార్చి06,సింగరేణి(కారేపల్లి) :** కారేపల్లి మండలం బాజుమల్లాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదవ తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ డే నిర్వహించారు. ఈసందర్భంగా చీమలపాడు పాఠశాల హెచ్ఎం భూక్య మంగ్యానాయక్ విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని వితరణ చేశారు. వాటిని హైస్కూల్ హెచ్ఎం వేణుమాధవ్ చేతుల మీదిగా విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా వారు మార్చి 14న నుంచి జరిగే వార్షిక పరీక్షలకు ఎలాంటి భయం లేకుండా సన్నద్దుకావాలని కోరారు. పరీక్షలంటే భయం వీడితేనే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయన్నారు. మంచి మార్కులతో విజయం సాధించి పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సీత్యా, సామ్రాజ్యలక్ష్మి, వరలక్ష్మి, మస్తాన్, లక్ష్మీనారాయణ, కనకరాజు, సిరాజ్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ప్రణాళికతో మారనున్న గ్రామాల రూపు రేఖలు

### సమన్వయంతో అభివృద్ధి చేయండి

### - వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్

**టీ మీడియా,మార్చి06,సింగరేణి(కారేపల్లి):** ప్రజలను భాగస్వామ్యం చేస్తూ రూపొందిస్తున్న ప్రజా ప్రగతి ప్రణాళికతో పల్లెల రూపురేకలు మారనున్నాయని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. శుక్రవారం కారేపల్లి మండలం అప్పాయిగూడెం రేతు వేదికలో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక పై అధికారులు, ప్రజాప్రతినిధులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రణాళిక అమలు తర్వాత అంతకు ముందు అభివృద్ధి అనేది స్పష్టంగా కనిపిస్తుందన్నారు. గ్రామాల్లో కావల్సి అభివృద్ధి పనులకు యాక్షన్ ప్రణాళిక తయారు చేసుకోవాలని దానికి నిధులు రప్పించే బాధ్యత తనదన్నారు. 99 రోజుల ప్రగతి ప్రణాళిక లో సర్పంచ్‌లు, కార్యదర్శులు ఇద్దరు కీలకమన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, దిశ కమిటీ సభ్యులు హేమలతబాలాజీ, సర్పంచ్‌లు మేదరి వీరప్రతాఫ్(టోనీ), దండు ప్రవీణ్, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ అనంతుల రమేష్, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, ఏవో బీ.అశోక్‌కుమార్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తకు మంత్రి పొంగులేటి సాయం

**టీ మీడియా,మార్చి06,సింగరేణి(కారేపల్లి):** కారేపల్లికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త తొగరు శ్రీను ఇటివల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం సంధర్భంగా జరిగిన ప్రమాదంలో కాలు విరిగింది. ఆసుపత్రిలో చికిత్స జరిగిన అనంతరం కోలుకున్న తొగరు శ్రీనును కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు ద్వారా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన క్యాంపు కార్యాలయానికి పిలిపించుకున్నారు.



శ్రీను యోగక్షేమాలు అడిగి తెలుసుకోని రూ.10వేల ను అందజేశారు. తన యోగక్షేమాలు తెలుసుకోని ఆర్ధిక సాయం చేసిన మంత్రి పొంగులేటికి బాధితుడు తొగర శ్రీను కృతజ్ఞతలు తెలిపాడు.

## పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ఎఎస్ఐఎఫ్ వినతి

**టీ మీడియా,మార్చి 6, ఖమ్మం రూరల్ :** ఎదులాపురం పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ తక్షణమే విడుదల చేయాలని అదే విధంగా ఖమ్మం రూరల్ మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నెలకొల్పాలని ఎ ఎస్ ఐ ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బుర్ర మనోజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఖమ్మం మండలం లో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటనలో భాగంగా ఎ ఎస్ ఐ ఎఫ్ పాలేరు నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో పొంగలేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా బూర.మనోజ్ మాట్లాడారు.

## సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి మార్పు

### పట్టణ కన్వీనర్‌గా సుంకర సుధాకర్ నియామకం



**టీ మీడియా,మార్చి06,వైరా:** సీపీఎం వైరా పట్టణ కమిటీ కన్వీనర్‌గా సుంకర సుధాకర్‌ను పార్టీ పట్టణ కమిటీ నియమించిందని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. వైరా బోడేపూడి భవన్‌లో మచ్చా మణి అధ్యక్షతన జరిగిన పట్టణ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఇప్పటివరకు పట్టణ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న చింతనిప్పు చలపతిరావు స్థానంలో జిల్లా కమిటీ సభ్యుడు అయిన సుంకర సుధాకర్‌ను వైరా పట్టణ కమిటీ కన్వీనర్‌గా కొనసాగుతారని సమావేశం నిర్ణయించినట్లు ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు, పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## సింగరేణి కార్మికులతోనే బొగ్గు ఉత్పత్తి

### ఏఐటీయూసీ డిమాండ్

**టీ.మీడియా,మార్చి6,కొత్తగూడెం :** జీకే ఓసి నుండి జెవిఆర్ఓసికి డిప్యూటేషన్‌పై పంపిన కార్మికులను వెంటనే తిరిగి వెంకటేష్ ఖని ఓపెన్ కాస్ట్‌లో నియమించాలని, కోల్ క్రషర్స్, బొగ్గు రవాణా అన్నీ కూడా సింగరేణి సిబ్బందితోనే నడిపించాలని వి కే సి ఎం కు సరైన సిబ్బంది,ఇన్‌ఫ్రాస్ట్రక్షర్స్‌ని సమకూర్చాలని డిమాండ్ చేస్తూ కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రెటరీ మల్లికార్జున్ రావు, కేంద్ర కార్యదర్శి వంగా వెంకట్ సారధ్యంలో శుక్రవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజుకు మెమోరాండం అందించారు. కొత్తగూడెం ఏరియా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ.. కొత్తగూడెం ఏరియాలోని గౌతంఖని ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ మూసేసిన తర్వాత కొత్తగూడెం ఏరియా నుండి వివిధ ఏరియాలకు అలాగే సత్తుపల్లి ఏరియాకు డిప్యూటేషన్ మీద పంపినటువంటి కార్మికులందరినీ కూడా తిరిగి వెంటనే వీ కే సీ ఎం లో నియమించాలని కోరారు.వికే సి ఎం ప్రైవేటీకరణ చేసినట్లయితే కొత్తగూడెంలో కార్మికుల సంఖ్య తగ్గిపోతే కొత్తగూడెం ఏరియాలో ప్రజానీకం, వ్యాపారవర్గం కూడా ప్రత్యక్షంగా పరోక్షంగా మనుగడ లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎట్టిపరిస్థితిలో డిప్యుటేషన్ మీద వెళ్లిన కార్మికులను తిరిగి వికేసిఎంలో నియమించి కొత్తగూడెం ఏరియాను కాపాడాలని ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ రాములు, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ హుమాయిన్, వికే సి ఎం పిట్ సెక్రటరీ ఎంఆర్‌కే ప్రసాద్, ఏరియా స్టోర్స్ పిట్ సెక్రెటరీ కమల్, వర్క్ షాప్ పిట్ సెక్రటరీ మధు కృష్ణ, రాజేశ్వరరావు, సాంబమూర్తి, బండారి మల్లయ్య, రమణ, సురేశ్, సాయి పవన్, రవి పాల్గొన్నారు.



## రుద్రంపూర్‌లో మత సామరస్యం

**టీ.మీడియా,మార్చి6,రుద్రంపూర్ :** మతాలు మనుషులను వేరు చేయవు.. మనసులు కలిసినప్పుడు సమాజం ఒక్కటిగా నిలుస్తుంది" అనే సందేశాన్ని ఇఫ్తార్ కార్యక్రమం మరోసారి చాటి చెప్పింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీకి చెందిన సందిరి గోపాల్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. మత సామరస్యానికి, మానవతా విలువలకు ప్రాధాన్యత ఇచ్చే వ్యక్తిగా గోపాల్‌ను గ్రామస్తులు స్మరించుకుంటారు. మొహర్రం మాసంలో నిర్వహించే పీరీల కార్యక్రమాల్లో ఆయన భక్తిశ్రద్ధలతో పాల్గొనడమే కాకుండా వాటి నిర్వహణలో కూడా ముందుండేవాడు. తండ్రి చూపిన అదే మానవత మార్గాన్ని కొనసాగిస్తూ ఆయన కుమారుడు సందిరి కిరణ్ రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా రుద్రంపూర్ మసీదు వద్ద ముస్లిం సోదరుల కోసం శుక్రవారం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశాడు. ఉపవాస విరామ సమయంలో ముస్లింలు ప్రార్థనల అనంతరం ఇఫ్తార్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు పెద్దలు అబ్దుల్ భాషిద్, మసీద్ మౌలానా మజార్, సోను భాయ్, షమీం, కరీం, షాకీర్, సమీర్, ఫారుక్, ఉమర్, మునవర్, అజార్, సాయిరామ్, శంకర్, శ్రీనివాస్, కొండరాజు, మైల కృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక

### -ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### -జిల్లా కలెక్టర్ అంకిత్

**టీ.మీడియా,మార్చి6,భద్రాద్రి కొత్తగూడెం :** అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు . శుక్రవారం అన్ని శాఖల జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖలకు కేటాయించిన పనులను సమగ్ర ప్రణాళికతో అమలు చేసి లక్ష్యాలను సాధించాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, వైద్య ఆరోగ్య సేవల విస్తరణ, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు, అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమం తదితర కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని తెలిపారు.



## మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో ఇఫ్తార్



**టీ.మీడియా,మార్చి6,చింతూరు:**ముస్లిం మైనార్టీ ప్రభుత్వ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పడిన పోలవరం జిల్లా చింతూరు మండల కేంద్రంలోని యాసీన్ మసీదులో శుక్రవారం ముస్లిం సహోదరులకు రంజాన్ రోజా ఇస్తారు విందును ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా ఎంతో పవిత్రంగా నెల రోజులపాటు ముస్లిం సహోదరులు రోజా ఉపవాస దినములను పాటిస్తూ కఠోర నియమాలను నిర్వహిస్తూ మానసిక శారీరక రుగ్మతల నుండి విముక్తి కోరుతూ జరుపుకుంటున్న ఉపవాసా దీక్ష పరులకు ప్రభుత్వం ద్వారా ఉపవాస ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం పట్ల చింతూరు యాసిన్ మసీద్ కమిటీ ఎండి జిక్రియ, షేక్ దస్తగీర్, సయ్యద్ కిఫాయత్ తుల్లా, ఇమామ్ సాహెబ్ ఇజాజ్ అహ్మద్, హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కమిటీ వారికి డిస్టిక్ మైనార్టీ వెల్ఫేర్ పోలవరం జిల్లా ఇన్చార్జ్ హెచ్ వి ఎస్ మూర్తి, శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రినాథ్, ప్రభాకర్ రావు సెట్విన్ సీఈవో మరియు గ్రామ పెద్దలు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు మహమ్మద్ జమాల్ ఖాన్, ఎండి జహంగీర్, షహన్నా, తదితరులు పాల్గొన్నారు.

# క్లీన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

**-మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత**



**టిమీడియా,మార్చి6,ఖమ్మం రూరల్ :** ఏదులాపురం మున్సిపాలిటీనీ పరిశుభ్రత మున్సిపాలిటీగా తయారు చేసే విధంగా ప్రజాపాలన ప్రగతి-ప్రణాళిక సిద్ధం చేశామని ఏదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆయా వార్డులకు చెందిన కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బందితో పరిశుభ్రత కార్యక్రమం ప్రారంభించారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీతో కలిసి మునిసిపల్ సిబ్బంది కౌన్సిలర్లతో పారిశుద్ధ్య ప్రణాళికకు సంబంధించి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక నేటి నుండి మున్సిపాలిటీ లో ప్రారంభం అయ్యిందన్నారు. 99 రోజులపాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, ప్రతి పది రోజులకు ఒక శాఖ తరపున ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. 99 రోజుల ప్రణాళికకు సంపూర్ణ సహకారం అందించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు శ్రీధర్ రెడ్డి, మణి, ఉమా, కిరణ్, శ్రీనివాస్, మధు ,పాల్గొన్నారు.

## యన్నంశెట్టి కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీ నామ పరామర్శ

**టి మీడియా,మార్చి 6,మధిర :**మున్సిపాలిటీ 19వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ యన్నంశెట్టి అప్పారావు మాతృమూర్తి యన్నంశెట్టి రాములమ్మ గురువారం సాయంత్రం కన్నుమూసిన విషయం విదితమే. ఈ సందర్భంగా శుక్రవారం మధిర పట్టణంలోని వారి నివాసం నుంచి స్మశానవాటిక వరకు జరిగిన అంతిమయాత్రలో బీఆర్ఎస్ మాజీ లోక్‌సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, జెడ్పీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ మధిర అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి లింగాల కమల్ రాజు తో పాటు కలసి ఆయన పాల్గొన్నారు అనంతరం అక్కడ ఆమె పార్థివదేహానికి మాజీ ఎంపీ నామ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం యన్నంశెట్టి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వారి మాతృమూర్తి మృతి పట్ల నామ తన ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలియజేశారు.

# సత్తాచాటిన యస్.బి.ఐ.టి



**టి మీడియా,మార్చి 6,ఖమ్మం :**వికసిత్ భారత్ ఏ 2047 పేరిట జాతీయ స్థాయిలో నిర్వహించే వికసిత్ భారత్ యంగ్ పార్లమెంట్ - 2026 జిల్లా స్థాయి పోటీలలో తమ కళాశాలకు చెందిన పి. హనుమయ్య ద్వితీయ స్థానంలో నిలిచినట్లు యస్.బి.ఐ.టి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన పోటీలలో నాయకత్వలక్షణాలు, సామాజిక బాధ్యత, చట్టాలపై పట్టు వంటి అంశాలను పరిగణలోకి తీసుకొని విజేతలను ఎంపిక చేసినట్లు తెలిపారు. విజేతలు తదుపరి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. కాగా తమ విద్యార్థి పి. హనుమయ్య బీహార్‌లోని బుద్ధగయాలో నిర్వహించే యంగ్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంకు ప్రతినిధిగా ఎంపికైనట్లు తెలిపారు.

**నేషనల్ సైన్స్ డే పోటీలలో**

నేషనల్ సైన్స్ డే సందర్భంగా స్థానిక యస్.ఆర్. అండ్ బి.జి.యన్.ఆర్ డిగ్రీ కళాశాల డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజిక్స్ వారి ఆధ్వర్యంలో డిగ్రీ మరియు పి.జీ విద్యార్థులకు నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో తమ కళాశాల విద్యార్థులు సత్తా చాటినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డా॥జి.ధాత్రి తెలిపారు. తమ విద్యార్థులు యు. జయశ్రీ ఇంక్యుబేషన్ ఐడియాలలో ద్వితీయ స్థానం, యమ్.డి. జునైద్ సిద్దిఖీ ఉపన్యాసంలో ద్వితీయ స్థానంలో నిలవగా యస్.కె. షఫీయా వ్యాసరచన పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా॥జి.రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు సమాజంపై బాధ్యతను గుర్తుచేసేలా ఇటువంటి సామాజిక, ఆలోచనాత్మక పోటీలలో తమ విద్యార్థులు పాల్గొనేలా తోడ్పాటును అందిస్తామని తెలిపారు. విద్యార్థులలోని ఆసక్తిని గమనించి తగిన శిక్షణను అందించడానికి తమ యాజమాన్యం ఎల్లప్పుడు సిద్దంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెల్ బాధ్యులు డా॥ వి. మురళీమోహన్, పి. అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ అమలులో నిర్లక్ష్యం ..?

## కార్మికుల ఆవేదన




**టీ మీడియా, మార్చి 6, రుద్రంపూర్:** తెలంగాణ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన షెడ్యూల్డ్ కులాల రేషనలైజేషన్ ఆఫ్ రిజర్వేషన్స్ చట్టం--2025 (యాక్ట్ 15 ఆఫ్ 2025) ప్రకారం ఎస్సీ ఉప వర్గీకరణను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్లో పూర్తిస్థాయిలో అమలు చేయడంలో యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తున్నట్లు కార్మిక వర్గాల్లో విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 2025 ఏప్రిల్ 14న గెజిట్ ద్వారా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చి ఉద్యోగాలు, పదోన్నతులు, విద్యా రంగాల్లో ఎస్‌సి వర్గాలను గ్రూప్--1 గ్రూప్--2 గ్రూప్--3లుగా విభజించి రిజర్వేషన్లను అమలు చేయాలని స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. అయితే సింగరేణిలో ఎగ్జిక్యూటివ్ కేటగిరీలో పదోన్నతుల విషయంలో ఈ విధానాన్ని పాక్షికంగా అమలు చేస్తున్నప్పటికీ, ముఖ్యంగా ఉద్యోగుల ప్రమోషన్లలో మాత్రం ఎస్‌సి ఉప వర్గీకరణను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి.ప్రమోషన్లలో రిజర్వేషన్లు సరిపోతున్నాయా లేదా అన్నది లెక్కించేటప్పుడు మొత్తం 15 శాతం కలిపి కాకుండా, ప్రతి కేడర్‌లో ఉప వర్గాల వారీగా లెక్కించాలని ప్రభుత్వం స్పష్టంగా పేర్కొన్నప్పటికీ సింగరేణిలో ఆ విధానం అనుసరించడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా ఉద్యోగుల పర్సనల్ ఫైళ్ల, సర్వీస్ రికార్డుల్లో ఎస్‌సి ఉప వర్గాలకు సంబంధించిన వివరాలు నమోదు చేయకపోవడం కూడా చట్టం అమలులో మరో పెద్ద లోపంగా ఉద్యోగులు పేర్కొంటున్నారు. ఈ అంశంపై సింగరేణి కాలరీస్ షెడ్యూల్డ్ క్యాస్ట్ ఉద్యోగుల సంక్షేమ సంఘాలు యాజమాన్యానికి పలుమార్లు వినతులు సమర్పించినట్లు సమాచారం.చట్టం అమల్లోకి వచ్చి దాదాపు సంవత్సరం గడుస్తున్నప్పటికీ యాజమాన్యం తగిన చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ ఉప వర్గీకరణ అమలు చేయకపోవడం వల్ల చట్టం ద్వారా లబ్ధిపొందాల్సిన ఉప వర్గాలకు న్యాయం జరగడం లేదని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రమోషన్ విధానాలు, రోస్టర్ వ్యవస్థలను వెంటనే సవరించి చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై సింగరేణి యాజమాన్యం నుండి అధికారిక స్పందన రావాల్సి ఉంది.

# జియా చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు

**-విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ**



**టీ మీడియా, మార్చి 6,తిరుమలాయపాలెం :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామానికి చెందిన అమరజీవి, యుటిఎఫ్ ఉమ్మడి రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, ఖమ్మం జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు సయ్యద్ జియావుద్దీన్ గత ఏడాది గుండెపోటుతో మృతి చెందారు. జియా సార్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు నవతెలంగాణ ఖమ్మం రీజినల్ మేనేజర్ సయ్యద్ జావిద్ జియా చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించి సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా శుక్రవారం సుబ్లేడు జిల్లా పరిషత్ పాఠశాలలో ఆరవ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు పెన్నులు, పరీక్ష ఫ్యాడ్స్ సయ్యద్ జీయావుద్దీన్ జ్ఞాపకార్థం పంపిణీ చేశారు. స్కూల్ హెడ్మాస్టర్ గోపాలరావు అధ్యక్షతన జరిగిన సభలో గ్రామ సర్పంచ్ సంగబత్తుల స్వాతి రెడ్డి మాట్లాడుతూ.. జియా సార్ జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలకు చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం జియా సార్ కుమారుడు సయ్యద్ జావిద్ మాట్లాడుతూ.. తన తండ్రి జ్ఞాపకార్థం మరిన్ని సేవా కార్యక్రమాలకు చేపడతానని తెలిపారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో బాగా రాసి పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని చెప్పారు. మీకు భవిష్యత్తులో అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ రిటైర్డ్ టీచర్ వనవాసం జనార్దన్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు సంగబత్తుల సుమన్ రెడ్డి, సీఐటీయూ మండల నాయకులు వశపోంగు వీరన్న, ఉపసర్పంచ్ భూక్యా కానీల్ కుమార్ నాయక్, యుటిఎఫ్ మండల బాధ్యులు రాజు, గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్డ్ మెంబర్స్ భూక్యా అచ్చమ్మ, సతీష్,మాజీ సర్పంచ్ లు, భూక్యా వీరన్న నాయక్, మాజీ ఉపసర్పంచ్ బత్తుల వెంకటనారాయణ, మాజీ వర్డ్ మెంబర్స్, గుంజ యలమంద, గడ్డం కరుణాకర్ రెడ్డి, గంధసిరి నవీన్, చంద్ పాషా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పాలనలో

## దిగజారిన దేశ ఆర్థికస్థితి

పేదలకు ఇచ్చిన హామీల అమలు విస్మరిస్తుందన్నారు. ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలు, హక్కుల కోసం పోరాటాలు చేద్దామన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఖమ్మం డివిజన్ అధ్యక్షునిగా కూరాకుల నరసయ్య. ఉపాధ్యక్షులుగా చల్ల రాజు. ప్రధాన కార్యదర్శిగా కేలోతు పాపారావు, సహాయ కార్యదర్శిగా కోడెం సీతారాములు, కోశాధికారిగా ఎస్.కె హుస్సేన్‌బీ తో పాటు 16 మందిని కమిటీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి బందెల వెంకయ్య,ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు,సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి.ఝాన్సీ, టేకులగూడెం సర్పంచ్ గుమ్మడి సందీప్, ఏఐపీకేఎంఎస్ నాయకులు చల్లా రాజు, రావుల నాగయ్య, మేక రామనాథం, పొట్లపల్లి కృష్ణ, కొడెం సీతారాములు, గుమ్మడి ఎర్రయ్య, గుమ్మడి సరోజిని, అనసూర్య, సీత, సమ్మక్క, సత్తిరెడ్డి, సక్రు, రాము, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రయివేట్ దవాఖానల

నిర్ధారణ పరీక్షల కోసం రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు వసూలు చేస్తున్నాయనే విమర్శలున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా గర్భిణులకు స్కానింగ్ చేయడమే కాకుండా ఆడపిల్ల ఉన్నట్లు గుర్తిస్తే అబార్షన్‌కు ప్రోత్సహిస్తున్నారు. మరికొందరు ప్రైవేట్ ఆస్పత్రులతో కుమ్మక్కై ప్రసవం, ఇతర ఆపరేషన్ కేసులను రెఫర్ చేస్తూ కమీషన్లు దండుకుంటున్నారని తెలుస్తున్నది. నకిలీ వైద్యుల వ్యవహారంతో కొన్ని సందర్భాల్లో పురిటిలోనే బిడ్డ ప్రాణాలు పోతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సమన్వయంతో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్

మెంబర్ నుంచి సర్పంచ్, ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తూ క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎక్కడ పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలో ప్రణాళిక సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పరిధిలో ప్రజలకు అందించే వివిధ సేవలకు సంబంధించి పెండింగ్ ఫైల్స్ 10 రోజులలో క్లియర్ చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిపిఓ రాంబాబు, గ్రామ సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## కారు పల్టీ కొట్టి ఒకరు మృతి

**టీ మీడియా, మార్చి 6, మోతె:** కారు పల్టీ కొట్టిన ఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరు గాయాల పాలైన ఘటన మండల కేంద్రంలో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బురకచర్లకు చెందిన కోట మహేందర్ రెడ్డి (66), చిరుముల సత్తి రెడ్డి అను వ్యక్తులు వారి సొంత కారులో నకిరేకల్ పెళ్లికి వెళ్లి హాజరై ఇంటికి వస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో మధ్యాహ్నం 3.30 లకు మోతే గ్రామ శివారులో సర్వీస్ రోడ్డు కు చేరుకునే సరికి వారి కారు అదుపు తప్పి పక్కనే ఉన్న డివైడర్ ను ఢీకొని పల్టీ కొట్టిందన్నారు. దీంతో కారులో ఉన్న ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి అన్నారు. మహేందర్ రెడ్డి చికిత్స పొందుతూ మృతి చెందాడన్నారు.